ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 02-07-2025
పేజీలు : 7



# అర్చకులకు సంక్షేమం



**వరంగల్, జులై 1 :** దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఏర్పాటు చేసిన సం క్షేమ నిధి నుంచి ఆలయాల్లో పని చేసే రెగ్యులర్ అర్చ కులు, ఉద్యోగులతోపాటు ధూప దీప నైవేద్య పథకం పరిధిలోని అర్చకులకు సైతం ఆర్థిక సాయాన్ని అం దించనున్నది. సంక్షేమ నిధి వర్తింపులో ప్రభుత్వం కొన్ని సడలింపులిచ్చి ఆర్థిక సాయాన్ని పెంచింది. దేవాలయ ఉద్యోగులు, అర్చకులకు, ధూప దీప నైవేద్య (డీడీఎన్) అర్చకులకు ఆర్థిక ప్రయోజనాలు, సామాజిక భద్రత కల్పించే లక్ష్యంగా విధివిధానాలను ప్రకటించింది. ఈ ప్రయోజనాలు అర్చక ఉద్యోగుల సేవా కాల ఆధారంగా అందుతాయి. మెడికల్ రీయింబర్స్‌మెంట్, వివాహ పథకం, ఉపనయనం, ఇంటి నిర్మాణం, మర మ్మతులు, విద్య తదితర అంశాల్లో లబ్ధి జరుగుతుంది. ప్రభుత్వం ద్వారా అర్చకులు, ఉద్యోగులకు పలు ప్రయో జనాలు కల్పించేందుకు ఒక ట్రస్టును నెలకొల్పి సంక్షేమ నిధిని ఏర్పాటు చేసింది. తద్వారా పది రకాల ప్రయో జనాలను అందించనున్నది. పెద్దపల్లి జిల్లాలో ధూప దీప నైవేద్య పథకం 153 ఆలయాల్లో అమలవుతున్నది. కొత్తగా మరో 70 ఆలయాలకు పథకాన్ని వర్తింపజేయా లని గత నెలలో దరఖాస్తు చేశారు. ఇందులో కొన్ని దేవాలయాలకు పథకాన్ని వర్తింప చేయనున్నారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆలయ అర్చక ఉద్యోగుల ప్రయోజనాల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసింది. ఈ ట్రస్టు ద్వారా పది రకాల ప్రయోజనాలు అమలులో ఉన్నాయి. అర్చక ఉద్యోగులకు రిటైర్‌మెంట్ గ్రాట్యూటీ (మరణానంతరం) 20 ఏళ్లకు పైగా సేవలం దించే వారైతే రూ.8 లక్షలు, 15-20 ఏళ్ల మధ్య సర్వీసు కలిగిన వారికి రూ.6 లక్షలు, 10-15 ఏళ్ల సర్వీసు ఉంటే రూ.4 లక్షలు, పదేళ్ల కనీస సర్వీస్ పూర్తికాక ముందే మృతి చెందితే 2 లక్షల రూపాయలు చెల్లిస్తారు.

# కేజీబీవీ, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఆత్మకూరు, జులై 01 (ప్రజాజ్యోతి)::** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ పనులను పరిశీలించారు. సరిత అనే లబ్ధిదారుతో కలెక్టర్ మాట్లాడారు. ఏం పనులు చేస్తుంటారని కలెక్టర్ అడుగగా సరిత దంపతులు తాము వ్యవసాయం చేస్తామని సమాధానమిచ్చారు. రైతు భరోసా జమ అయ్యిందా అని కలెక్టర్ అడుగగా రైతు భరోసా జమ అయినట్లు తెలిపారు.

4 లో..

# డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి

పోతన జంక్షన్ బీట్ బజార్ ప్రాంతంలో పరిశీలన



6 లో..

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ వైద్య దినోత్సవం




**రఘునాథపల్లి, జూలై 1 (ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి స్టేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. క్లబ్ కార్యదర్శి కడారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులతో పాటు గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యులకు శాలువాతో సన్మానం చేశారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ. వైద్యో నారాయనో హరి వైద్యులు చేసే సేవలు మరువలేని అని వారు కొనియాడారు. కార్యక్రమంలో పూర్వ జోనల్ చైర్మన్ కురెల్లి ఉపేంద్ర గుప్తా,కోశాధికారి యండి రహీం,పూర్వ అధ్యక్షులు లక్ష్మీనారాయణ,ప్రదీప్, బచ్చు శ్రీనివాస్, మర్కలా మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి పై ఎమ్మెల్యే నాగరాజు చేసిన వాక్యాలు అవాస్తవం, అనుచితం

**ఎర్రబెల్లిని విమర్శించడం సిగ్గు చేటు...**

**పాలకుర్తి,వర్ధన్నపేట నియోజకవర్గాల్ని అభివృద్ధి చేసిన ఘనత ఎర్రబెల్లిది...**

**నాగరాజు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం...**

**వర్ధన్నపేట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి-**



**వర్ధన్నపేట,జూలై 01, ( ప్రజాజ్యోతి న్యూస్ ):**
వర్ధన్నపేట బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి మాట్లాడుతూ అనేక స్థాయిలలో ఎర్రబెల్లి పై ఆధారపడిన విషయాలను మర్చిపోతే ఎలా పోలీస్ అధికారిగా ఉన్న సమయంలో సహాయం పొంది మర్చిపోయి మాట్లాడడం విడ్డూరంఎన్టీఆర్,చంద్రబాబు,కెసిఆర్ లాంటి గొప్ప నాయకుల మన్ననలు పొందిన చరిత్ర దయాకర్ రావుదిదొరల పెత్తనం అని అంటున్నావ్ నీ చుట్టూ ఉన్న దొరలు లేనిదే నియోజకవర్గం తిరగలేని పరిస్థితి నీది భవిష్యత్తులో మళ్ళీ ఎమ్మెల్యే గా గెలిచే అవకాశం లేదు మీ ముఖ్యమంత్రే జనాలు నన్ను దొంగను చూసినట్లు చూస్తున్నారు అని స్వయంగా ఒప్పుకున్నాడు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని చోట్లా బిఆర్ఎస్ జెండా ఎగురుతుంది.ఇప్పటికైనా నోరు దగ్గరపెట్టుకొని మాట్లాడండి లేదంటే గ్రామాల్లో అడుగడుగునా అడ్డుకుంటాం బీఆర్ఎస్ నాయకులకు కేసులు కొత్తకాదు ఉద్యమంలో దెబ్బలు తిని జైల్లో ఉన్న వాళ్ళం మర్చిపోవొద్దు.దయాకర్ రావు పై విమర్శలు చేయడం అంటే ఆకాశం పై ఉమ్మివేసుకోవడమే అని విమర్శ నీ కింద చెంచలకి దయాకర్ రావు నీ విమర్శించే స్థాయి లేదు ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బీఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ చింతల యాదగిరి,బి.ఆర్.ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి,మాజీ ఎంపీపీ అప్పారావు,మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి,మాజీమార్కెట్చైర్మన్గుజ్జసంపత్రెడ్డి,గోపాలరావు,మున్సిపల్మాజీ వైస్చైర్మన్ ఎలెందర్ రెడ్డి,వేణుగోపాల్,కుమారస్వామి, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించాలి

**-కట్టుకున్న భార్య మరణానికి కారణం అయిన ఎస్ఐ ని ఉరితీయాలి**

**-మానవత్వాలు మరిచిపోతున్న ఈ సమాజం ఎటువైపు వెళ్తోంది**

**-అఖిల భారత మహిళా సమైక్య మండల కన్వీనర్ రౌతు రేణుక**



**సంగెం,జూలై01(ప్రజాజ్యోతి):**
మహిళల పై జరుగుతున్న హత్యాచారాలను ఖండించాలని అఖిల భారత మహిళా సమైక్య మండల కన్వీనర్ రౌతు రేణుక అన్నారు.మంగళవారం రోజున అఖిల భారత మహిళా సమైక్య మండల కమిటీ సమావేశం మండలంలోని కుంటపెల్లి గ్రామంలో కామ్రేడ్ స్వరూపక్క అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ..చట్టాన్ని రక్షించాల్సిన ఒక ఎస్సై కట్టుకున్న భార్యను అనేక చిత్రహింసలు పెట్టి ఆ చిత్రహింసలకు తట్టుకోలేక ఆ భార్య పురుగుల మందు తాగి చనిపోయిందని,వీటన్నిటికీ కారణం చేసుకున్న భర్త అయినా ఎస్సై ఒక చట్టాన్ని రక్షించాల్సిన ఎస్సై కట్టుకున్న భార్యని ఇంత ఘోరంగా చిత్రహింసలు పెడితే తను పనిచేస్తున్న పోలీస్ స్టేషన్లో మహిళలకు ఏ రక్షణ ఉంటుందని ఒక సారి ఆలోచించాలని తెలిపారు.అదేవిధంగా కన్నతల్లి పై మమకారం లేకుండా తొమ్మిది మాసాలు మోసి పుట్టినప్పటినుంచి తను నడిచేంతవరకు తల్లి తన యొక్క ప్రేమతో పాలుపంచుకొని తను తిన్నా తినకుండా కూడా కొడుకు బాగా కలగకుండా చూసుకున్న కన్నతల్లి అలాంటి కన్నతల్లిని మరిచిపోయి మానవత్వాన్ని మరిచిపోయి కన్నా కొడుకే తల్లి మీద పెట్రోల్ పోసి అంటించిన ఘటన మనం చూస్తున్నమని,ఇలాంటివి ఒకటి కాదు రెండు కాదు అనేక కోణాల్లో జరుగుతున్నాయని ఒకపక్క గ్రామాలలో విపరీతంగా బెల్ట్ షాపులు గ్రామాలలో యువకులు మత్తు పదార్థాలు అలవాటై అసలు ప్రేమ అభిమానాలను మరిచిపోయి వాళ్ళు ఏ సందర్భంలో ఏం చేస్తారో తెలియని ఈ రోజుల్లో ఉన్నాయని ఒక అమ్మాయి బయటకెళ్ళి మళ్ళీ ఇంటికి రావాలంటే తల్లిదండ్రులు అనేక భయంతో గురవుతున్నారని దీనికి కారణం ఏంటిది ఈ చట్టాలు ఏం చేస్తున్నాయని ఎవరికి రక్షణ కల్పిస్తున్నాయని ఒకసారి ఆలోచించాల్సిన ఈ సమాజం ఎటు పోతుంది అసలు ఈ సమాజంలో కన్నతల్లులు ఏ స్థాయిలో కొడుకులను చూడాలి ఆస్తి గురించేనా ఆశ ముఖ్యమా కొడుకులకు ఆస్తి పంచి ఇచ్చిన కూడా కొడుకే తన మరణానికి కారణమైన ఇంత దుర్మార్గానికి పాల్పడిన మూరు?డు ఇలాంటి కొడుకులను జైల్లో ఉంచాలని అన్నారు.వాళ్లకు సరైన శిక్షలు వేసి జైల్లో ఉంచాల్సిన బాధ్యత యంత్రాంగం మీద ఉన్నది ఇప్పటికైనా గ్రామాలను బెల్ట్ షాపులను ఎత్తివేయాలి బత్తు పదార్థాలు లేకుండా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ఎప్పటికప్పుడు అన్వేషణ చేయాలి మైళ్ళకు సంబంధించిన చట్టాలు మైళ్ళకు అందుబాటులో ఉండాలి ఆ చట్టాలను మహిళలకు ఉపయోగించుకోవాలి ఇలాంటి సంఘటనలు జరగకుండా మహిళలకు రక్షణ ఉండే విధంగా యంత్రాంగం పనిచేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోనె రమ ఎర్ర రమక్క సుశీలక్క శారదక్క తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించిన డిఎం అండ్ హెచ్ఓ



**వరంగల్ సిటీ, జూలై 01(ప్రజాజ్యోతి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారుల వరకు అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మమును నిర్వర్తించాలని, సమయపాలన పాటించాలని, హెడ్ క్వార్టర్ లో ఉండాలని సూచించారు. ఎవరైనా అతిక్రమించినట్లయితే వారి పైన సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు. వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా సంక్రమిత వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాగే కలుషితమైన ఆహారం, నీరు, ఈగల వల్ల తీవ్రమైన నీళ్ల, బంక విరేచనాలు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధులకు దూరంగా ఉండేటట్లు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాపిడ్ యాక్షన్ టీములను సంబంధిత శాఖల సమన్వయముతో ఏర్పాటు చేసుకొని సమస్యలకు అనుకూలంగా స్పందించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని తెలిపారు. ప్రజలు కూడా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తెలిపే విషయాలపై అవగాహన కలిగి వ్యాధులకు గురికాకుండా పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, కలుషితం గాని ఆహారమును తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి వ్యాధి లక్షణాలు ఉన్న వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో తగిన పరీక్షలు, చికిత్సలు తీసుకోవాలని కోరారు. అనంతరం జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, వైద్యాధికారులు కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావుకు, ప్రోగ్రామ్ ఆఫీసర్లకు సన్మానము చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎస్ఓ విజయలక్ష్మి, డిపిఓ అర్చన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏమార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**-ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ జిల్లా ఇన్చార్జి వంగూరి ఆనందరావు మాదిగ**

**సంగెం,జూలై01(ప్రజాజ్యోతి):**
ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసిందని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ అన్నారు.మంగళవారం రోజున మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్ లో ఏమార్పీఎస్ ఏమేసేఫ్ అనుబంధ సంఘాల సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏమిస్పీ జిల్లా అధికార ప్రతినిధి సంగెం మండల ఇంచార్జ్ మాసాని గోపాల్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిలుగా జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరి ఆనందరావు మాదిగ,కో'ఇన్చార్జి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ హాజరై మాట్లాడుతూ..మంద కృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు.ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు.వారికి కావాల్సినంత ప్రోత్సాహాన్ని సహకారాన్ని మంద కృష్ణ మాదిగ అందించారు.ఆరోగ్యశ్రీ,ఆసరా పెన్షన్లు,రేషన్ బియ్యం పెంపు,తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు,మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించిందని అన్నారు.ఈ ఫలితాల అన్ని వర్గాలు పొందుతున్నారని అన్నారు.అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం చైతన్యమై మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మహాజనులుగా ఏకమై తెలంగాణ రాజకీయల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు.ఆ



దిశగా అన్ని కులాలు ఆలోచించాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని అన్ని గ్రామాల్లో అన్ని కులాల సమక్షంలో పెద్ద ఎత్తున జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్లేపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ,వరంగల్ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ,ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ,ఎమ్మార్పీఎస్ సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు మాదిగ,మండల ఉపాధ్యక్షులు కట్ల అశోక్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మెట్టుపెల్లి ఏలీయా మాదిగ,మాజీ సర్పంచ్ ఎల్లయ్య మాదిగ,బాల రూబెన్,దేవదాసు,కట్ల సంజీవ,మామిడాల రవీందర్,చిర్ర గణేష్ మాదిగ,అభిలాష్,నాగరాజు,కొల్కనూరి ప్రశాంత్,శ్రీను,బాబు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తకొండ ఎంపీటీసీ బరిలో కెసిఆర్ వీరాభిమాని ప్రజలు అవకాశం కల్పిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**-మంగ కుమార్**

**భీమదేవరపల్లి: జూలై 1 (ప్రజా జ్యోతి)...**
భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో ప్రజలు ఆశీర్వదిస్తే ఎంపిటిసి అభ్యర్థి బరిలో ఉంటానని కొత్తకొండ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మంగ కుమార్ బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం కొత్త కొండ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్తకొండ గ్రామా బీసీ రిజర్వేషన్ కలిసి వస్తే కొత్తకొండ ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో ఉంటానని, ప్రజలు ఆశీర్వదించి అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో



కొత్తకొండ, చంటయ్యపల్లి ధర్మారం, గ్రామాలను అభివృద్ధి చేస్తానని అన్నారు. మండల పరిషత్ నుండి నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.నీటి సరఫరా, పారిశుధ్య పనులలో ముందుండి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేస్తానని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షున్ని కలిసిన నేతలు





**దామెర, జులై 01 (ప్రజాజ్యోతి)::**
తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. రామచందర్ రావు ని హైదరాబాద్‌లో కలిసి బీజేపీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు. మంగళవారం హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవిని అధికారికంగా స్వీకరించిన ఎన్ రామచందర్ రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమెందర్ రెడ్డిని కలిసి, హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డా. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ.. "రాష్ట్ర పార్టీకి అనుభవజ్ఞుడైన, నిబద్ధత కలిగిన నాయకుడు లభించడం గర్వకారణం. రామ్‌చందర్ రావు పార్టీ సిద్ధాంతాల పట్ల అపారమైన నిబద్ధత కలిగి ఉన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమాల ద్వారా ప్రజలకు చేరువైన నాయకుడి నేతృత్వంలో తెలంగాణ బీజేపీ మరింత బలోపేతం అవుందన్నారు. రాష్ట్ర పార్టీకి ఆయన ఒక సమతుల్యమైన మార్గదర్శిగా నిలుస్తారు. ఆయనకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది" అని పేర్కొన్నారు. అలాగే, పార్టీ శ్రేణులందరూ సమష్టిగా పనిచేసి, ఆయన నాయకత్వంలో బీజేపీని అన్ని ప్రాంతాల్లో విస్తరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, వీసం రమణారెడ్డి, మొలుగూరి శ్రీనివాస్, నిమ్మగడ్డ జాన్ విక్రమ్, బత్తుల సుమంత్, కాగితాల సాయి కుమార్ పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా ప్రతినిధి జూలై 01 (ప్రజాజ్యోతి) :** పెంబర్తి మహాత్మ



జ్యోతిబాపూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాల అర్హులైన అభ్యర్థుల నుండి అతిథి ఆధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్ పోస్టుకు ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో 55 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని, బోధనలో అనుభవంతో పాటు యుజిసి నెట్ /సెట్/పిహెచ్ డి అర్హత గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తులు జులై 03వ తేదీ వరకు కళాశాలలో నేరుగా సమర్పించాలని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఇతర వివరాలకు 7013310928, 9441255110ఈ నంబర్లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి తెలిపారు.

# సమాజంలో వైద్యుల పాత్ర కీలకం

**ఎస్.ఆర్.కె పాఠశాలలో ఘనంగా వైద్యుల దినోత్సవం**

**భీమదేవరపల్లి, జూలై 1 (ప్రజా జ్యోతి) :** వైద్యుల దినోత్సవాన్ని



పురస్కరించుకుని ముల్కనూర్‌లోని ఎస్.ఆర్.కె స్కూల్ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్యుల సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేకంగా స్కిట్ ప్రదర్శించారు. వైద్యుల సేవా ధర్మం, సమాజంలో వారి బాధ్యతలపై ఈ ప్రదర్శన స్పష్టమైన అవగాహన కలిగించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వైద్యుల సేవలు ఎంత విలువైనవో వివరిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించేలా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అలాగే వ్యక్తిగత శుభ్రత, పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్యుల దినోత్సవాన్ని విద్యార్థులకు అవగాహన కలిగించే ఉద్దేశ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, జామెట్రీ బాక్సులు అందజేత




**వరంగల్ సిటీ, జూలై 01(ప్రజాజ్యోతి):**
నగరంలోని రంగశాయిపేటకు చెందిన శ్రీసాయి సేవా సంఘము ఆధ్వర్యంలో రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు (150) మంగళవారం పరీక్ష ప్యాడులు, జామెట్రీ బాక్సులు ఉచితంగా అందజేశారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రాగి శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీ సాయి సేవా సంఘం తరుపున ప్రతి సంవత్సరం సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 9,10 వ తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడులు మరియు జామెట్రీ బాక్సులు అందజేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ధనం కన్నా గుణం గొప్పదని, శ్రీ సాయి సేవా సంఘం సభ్యులు సేవా గుణం కలిగి ఉండడం అభినందనీయం అని అన్నారు. ఎంతో గొప్ప ఆలోచనతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన శ్రీ సాయి సేవా సంఘము వారికి అభినందనలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల భోదన, భోదనేతర సిబ్బంది, శ్రీ సాయి సేవా సంఘము అధ్యక్షులు రాగి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రావుల సురేష్, కోశాధికారి రావుల మహేష్, సహాయ కోశాధికారి దువ్వ రాజ్ కుమార్ ఉపాధ్యక్షులు బండారి అరవింద్, ముఖ్య సలహాదారులు కొట్టె వినయ్ కుమార్, ఆవునూరి కుమారస్వామి, శేర్ల కిషోర్, సభ్యులు ముల్కనూరి నవీన్, ఆళ్ల ప్రసాద్, కేడల చంద్రశేఖర్, ఎలుగు రాకేష్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవీ, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**ఆత్మకూరు, జులై 01 (ప్రజాజ్యోతి)::**
హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఇందిరమ్మ ఇండ్లు, నర్సరీని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ పనులను పరిశీలించారు. సరిత అనే లబ్ధిదారుతో కలెక్టర్ మాట్లాడారు. ఏం పనులు చేస్తుంటారని కలెక్టర్ అడుగగా సరిత దంపతులు తాము వ్యవసాయం చేస్తామని సమాధానమిచ్చారు. రైతు భరోసా జమ అయ్యిందా అని కలెక్టర్ అడుగగా రైతు భరోసా జమ అయినట్లు తెలిపారు. ఈ గ్రామంలో ఎంతమందికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి మేస్త్రి ఎంత తీసుకుంటున్నారని, ఇసుక కంకర, తదితర మెటీరియల్ను ఎక్కడినుండి తెచ్చుకుంటున్నారని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరీని కలెక్టర్ సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఏ ఏ రకాల మొక్కలను పెంచుతున్నారని, నర్సరీలో ఎన్ని మొక్కలు ఉన్నాయని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం( కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యాలయంలోని ప్రిన్సిపల్ రూమ్, లైబ్రరీ, స్టోర్ రూమ్, డార్మెట్రీ, టాయిలెట్స్, తరగతి గదులు, డైనింగ్ హాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పదో తరగతి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆత్మకూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు వివరాలను డాక్టర్ చైతన్య అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది, మందులు, ఓపి సేవలను గురించి వైద్యులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.

# రాళ్లవాగు వంతెన పనులు తొందరగా పూర్తి చేయాలి

**- రెండు మండలాల ప్రజలకు ప్రయాణం నరకంగా ఉంది - మంత్రి సీతక్క,ఎమ్మెల్యే వెంకట్రావు ప్రత్యేక దృష్టి పెట్టాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు**



**వెంకటాపురం, జులై 01 (ప్రజాజ్యోతి) :**
వెంకటాపురం-చర్ల మధ్య ఎదిర గ్రామపంచాయతీ పరిధిలోని రాళ్ళవాగు వంతెన కూలిపోయి సరైన ప్రయాణ మార్గం లేక ప్రజలు నరకయాతన పడుతున్నారని సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు మంగళవారం పత్రిక ప్రకటన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ములుగు జిల్లా వెంకటాపురం,వాజేడు మండలాల ప్రజలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం పట్టణానికి అనారోగ్యానికి గురైన వారు,గర్భిణీ స్త్రీలు అత్యవసరంగా ఆసుపత్రులకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాళ్లవాగు వంతెన కూలిపోయి నెలలు గడుస్తున్న మరమ్మత్తు పనులు నత్త నడకన సాగుతున్నాయని,జిల్లా మంత్రి సీతక్క,నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకట్రావు,ప్రభుత్వ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వర్షాకాలంలో గోదావరి వరదల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముంపు ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా వంతెన పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. బ్రిడ్జి పనులకు కేటాయించిన నిధులు సరిపోకపోతే ప్రత్యేక నిధులు మంజూరు చేయించి వంతెన పనులు తొందరగా పూర్తి చేసి,వాజేడు,వెంకటాపురం రెండు మండలాల ప్రజలకు సుఖమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.

# భర్త అత్తింటి వారి వేధింపులు తట్టుకోలేక వివాహిత ఆత్మహత్య

**మహాముత్తారం జూలై 1 (ప్రజాజ్యోతి):**
భర్త అత్తింటి వారి వేధింపులు తట్టుకోలేక వివాహిత పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన వావిళ్ళ గుజరీత అలియాస్ లతకు గతంలో రెండు వివాహాలు జరిగాయి. మూడో వివాహము 2025 మార్చిలో ములుగు జిల్లా మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన ఎడ్ల శివతో కుటుంబ సభ్యులు వివాహం జరిపించారు. వివాహం అనంతరం గుజరిత అలియాస్ లత భర్త ఎడ్ల శివ తో కలిసి హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. కొన్ని రోజులు మంచిగానే ఉన్న భర్త శివ భార్యపై అనుమానంతో ఇబ్బందులు పెడుతున్నట్టు లత కుటుంబ సభ్యులకు తెలిపింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భార్య భర్తలకు గొడవలు పెట్టుకోవద్దని నచ్చచెప్పారు. కొన్ని రోజుల తర్వాత శివ తనభార్యతో కలిసి గొడవలు సద్దుమణిగే వరకు హైదరాబాదులో నివాసం ఉంటున్న ఎడ్ల చిరంజీవి ఇంటి వద్ద ఉన్నారు. ఈక్రమంలో ఎడ్ల చిరంజీవి కూడా గుజరిత అలియాస్ లతను లైంగికంగా ఇబ్బందులు పెట్టడంతో లత ఎవరికి చెప్పకుండా పెగడపల్లిలోని తల్లిగారింటికి వచ్చింది. దీంతో శివ ఎవరికి చెప్పకుండా తల్లిగారింటికి ఎందుకు వెళ్ళావని గత నెల 30న ఎడ్ల శివ తన అన్నయగు చిరంజీవి బంధువులతో పాటు పెగడపల్లికి వచ్చి మాకు ఎందుకు చెప్పకుండా ఇలా ఇంటికి వచ్చావని ఆరా తీశారు. దీంతో లతా జరిగిన విషయం చిరంజీవి వేదించిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో మా మీద అనవసరంగా నిందలు వేస్తున్నావని వారు వెనుతిరిగి వెళ్లిపోయారు. దీంతో మనస్థాపానికి గురైన లత ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఆసుపత్రి తీసుకెళ్ళి చికిత్స అందిస్తున్న క్రమంలో మృతి చెందింది. మృతురాలు సోదరుడు వావిళ్ళ ప్రవీణ్ ఇచ్చిన పిర్యాదు మేరకు శివతోపాటు అతని అక్కలు బావలు అన్న ఎడ్ల చిరంజీవిలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు.

# మెడికవర్ హాస్పిటల్ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**వరంగల్ సిటీ, జూలై 01,(ప్రజాజ్యోతి):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నగరంలోని మెడికవర్ హాస్పిటల్ లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ల పద్మావతి డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా. షఫీ పాలగిరి హాజరై, గుండె ఆరోగ్యం, దాని పనితీరు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు మరియు అధ్యాపకులకు విలువైన మార్గదర్శనం అందించారు. కార్యక్రమంలో భాగంగా డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే, మెడికవర్ సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ కాలేజ్ విద్యార్థులకు ఉచిత ఓపీ కూపన్లను పంపిణీ చేశారు. అనంతరం డా. షఫీ ని కాలేజీ యాజమాన్యం వెంకటేశ్వర్ మరియు వరుణ్ ఘనంగా సన్మానించారు. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీసులో మెడికవర్ వైద్యులు ఊపిరితిత్తుల వ్యాధులు, క్షయ వ్యాధి మరియు వైరల్ ఫీవర్లపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రజల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు. ఇందులో పాల్గొన్న ఎస్బిఐ ఉద్యోగులకు ఉచిత ఓపీ కూపన్లు అందజేశారు. అనంతరం వైద్యుల దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ వైద్యులను ఎస్బిఐ వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మెడికవర్ ఏజీఎం హరినాథ్, వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలి

**- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**

**వరంగల్ సిటీ, జూలై01(ప్రజాజ్యోతి):** జూలై 04న గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీ లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ గ్రామస్థాయి మరియు డివిజన్ స్థాయి కార్యకర్తలతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని నాయకులకు మరియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గానికి ఇన్చార్జిలుగా నియమితులైన టి.పి.సి.సి. ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు దుద్దిళ్ల శ్రీనుబాబు, పల్లె శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి ధర్మారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కొండ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన ఊర నవీన్ రావు

**గణపురం ప్రజాజ్యోతి జూలై 01:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియామకమైన రామ చందర్ రావు కు భారతీయ జనతా పార్టీ గణపురం మండల శాఖ తరపున మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవ పట్ల మీ నిబద్ధత అనుభవం పార్టీకి మరింత బలన్నిస్తూ, అనేక మందికి ప్రేరణనిచ్చేలా ఉండాలని మీ సారద్యం లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పల్లె పల్లెన కాషాయ జెండా ఎగురవేయడానికి కృషి చేస్తామని మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని నాయకులకు,కార్యకర్తలకు, ప్రజలకు అన్ని విజయాలు కలిగేలా కృషి చేస్తామని అన్నారు.



# విద్యుత్ శాఖ పొలం బాటకార్యక్రమం

**గణపురం ప్రజాజ్యోతి జులై 01:**
గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో మంగళవారం విద్యుత్ శాఖ - పొలంబాట కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.విద్యుత్ శాఖ - పొలం బాట" ముఖ్య ఉద్దేశాన్ని ఎస్ఈ గారు వివరిస్తూ వంగిన స్తంభాలను సరి చేయడం విరిగిన లేదా ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు మార్చడం కిందకు వేలాడుతూ ప్రమాదకంగా ఉన్న లూజు లైన్ ను సరి చేయడం మొదలగునవి చేస్తామని.విద్యుత్ వినియోగదారులు రైతు సోదరులకు బట్టలు ఆరెసుకునే దండానికి జి ఐ వైర్ వాడకూడదు, జి ఐ వైర్ వాడడం వలన ఎలక్ట్రిక్ షాక్ కి గురి కావడం జరుగుతోంది.సర్వీస్ వైర్ లో జాయింట్స్ లేకుంట చూసుకోవాలి సర్వీస్ వైర్స్ జాయింట్స్ ఉండడం వలన షాక్ కి గురి కావడం జరుగుతుంది.అలాగే రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని, రైతులు భద్రత సూత్రాలను విద్యుత్ పొదుపు పాటించాలని కోరారు.ముఖ్యంగా, రైతులు తమ మోటార్స్ దగ్గర, తగిన కెపాసిటీ కలిగిన కెపాసిటర్స్ ను వాడాలని కోరుతు, ప్రయోగాత్మకంగా వారికి కెపాసిటరును మోటర్ దగ్గర అమర్చి చూపించి తగ్గిన కరెంటు



గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల రైతు సోదరులు హర్షం వ్యక్తం చేసి విద్యుత్ శాఖా పనితీరు పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే రైతులు తమ యొక్క సమస్యలను అధికారుల కు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ మల్చూర్ , డిఈ టెక్నికల్ భూపాలపల్లి వెంకటేశం, స్థానిక ఏఈ వెంకట రమణ, సబ్ ఇంజనీర్ రజినీకాంత్ విద్యుత్ శాఖ సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చి... స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి**

**గణపురం ప్రజాజ్యోతి జూలై 01:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుండి ఇప్పటి వరకు ఆరు గ్యారంటీలను సక్రమంగా అమలు చేయలేక పోయిందని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చి. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని గణపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద ప్రతినెల తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు రూ. 2500 ఇస్తామని, అలాగే రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల యువతి,యువకులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందిస్తామని గొప్పగా చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఈ పథకం జూన్ 2న ఐదు లక్షల మంది యువతి,యువకులకు రాజీవ్ వికాస యోజన పథకం ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాన్ని అందజేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే ఈ పథకానికి రూ. 9,000 కోట్లు కేటాయించగా ప్రభుత్వం నుండి రూపాయలు 6,250 కోట్ల సబ్సిడీ ప్రకటించారని ఎద్దేవా చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు చేయడానికి రాష్ట్ర బ్యాంకర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ పథకానికి బ్యాంకర్లు సహకరించాలని తెలిపారని, జూన్ 2న ఈ పథకం కింద ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించి ఇవ్వలేకపోయారని తెలిపారు. అలాగే ఈ పథకం సద్వినియోగం కావాలంటే బ్యాంకర్లు అధికారులు నియమించాలని ఉప ముఖ్యమంత్రి విక్రమార్కను కోరారని తెలిపారు. ఈ పథకం వివరాలు నాలుగు లక్షల రూపాయల వరకు లోన్ పొందే అవకాశం ఉన్నదని, ఈ లోన్ పథకంలో 70% సబ్సిడీ పోగా మిగిలిన 30% డబ్బులు బ్యాంకులకు కట్టవలసి వస్తుందని అన్నారు. ఈ పథకం వివరాల ప్రకారం లబ్ధిదారుడు రూ. 50,000 తీసుకున్నచో ఎలాంటి డబ్బులు కట్టవలసిన అవసరం లేదని, 1,00,000 రూపాయలు తీసుకుంటే పదివేల రూపాయలు కట్టవలెను, నాలుగు లక్షల రూపాయలు తీసుకుంటే లక్ష ఇరవై వేల రూపాయలు బ్యాంకర్లకు కట్టాలని, ఈ పథకం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని వివరాలు తెలియపరచి జూన్ 2 న అమలు చేయకపోవడం చాలా దురదృష్టమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమైందని, ప్రభుత్వం ఉపాధి అవకాశాలు యువతకు కల్పిస్తుంది అనుకుంటే అవి నీటి మూటలే అయ్యాయని ఆరోపించారు.అలాగే చేయూత పథకం ద్వారా వయోవృద్ధులకు నెలకు 4000 రూపాయలు ఇస్తామని,



అలాగే పది లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కల్పిస్తామని ప్రభుత్వం ఇంత వరకు ఆ పథకం యొక్క ఊసే లేకుండా చేసిందని ఆయన విమర్శించారు. ఇకపోతే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణం కింద సొంత ఖాళీ స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలను ప్రకటించిందని, కానీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఎల్-1, ఎల్-2, ఎల్-3 గా వివిధ కేటగిరీలుగా విభజించింది కానీ సొంత జాగా ఉన్నవారికి ప్రభుత్వం నిర్ణయించిన కొలతలు 400 నుండి 600 లోపు చదరపు అడుగులు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు డబ్బులు వస్తాయని తెలపడంతో దాదాపు స్థలం ఉన్న కొంత మందికి 390 చదరపు అడుగుల కొలతలు ఉన్నవారికి ఈ ప్రయోజనం పొందలేకపోతున్నారని అన్నారు. అలాగే గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఒక గదికి గాను లబ్ధిదారునికి నేరుగా 70 వేల రూపాయలు, మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి 14 వేల రూపాయలు నేరుగా లబ్ధిదారునికి ఇచ్చారని, కాబట్టి ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి సొంత జాగా కలిగిన వారికి నేరుగా లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, వారికున్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటారని లబ్ధిదారులు కోరుచున్నారు. హుజురాబాద్ పట్టణంలోని సిర్సపల్లి రోడ్డుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూములను నిరుపేదలై, సొంత ఖాళీ స్థలం లేని వారికి, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని కోరారు. ఇకపోతే ఇటీవల నూతనంగా తెల్ల రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు గృహ జ్యోతి పథకం వర్తించేటట్లు చేయాలని, ఈ పథకం కింద నూతన తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారునికి ఉచిత కరెంట్ 200 యూనిట్లు పొందేందుకు" ప్రజా పాలన" కార్యక్రమం ద్వారా గాని లేదా గ్రామాలలోని గ్రామపంచాయతీలు, మండలాలలోని మండల పరిషత్తులు, పట్టణాలలోని మున్సిపల్ కార్యాలయాలు, నగరాలలోని నగరపాలక సంస్థల అధికారులతో కొత్తగా రేషన్ కార్డులు తీసుకున్న లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ (గృహ జ్యోతి )పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా మోతే కర్ణాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# గోవర్ధనగిరి గోపాల్ స్వామి తండా రహదారిపనులు పూర్తి చేయాలి

**- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్**



**రఘునాథపల్లి, జూలై 1( ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామపంచాయతీ పరిధిలో గల గోపాల్ స్వామి తండాకు వెళ్లే రహదారి నిర్మాణం కేవలం కంకర పరచిన స్థాయిలోనే ఆగిపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్, మండల అధ్యక్షుడు బానోత్ విజయ్ కుమార్ నేతృత్వంలో తండా ప్రజలతో కలిసి రహదారిని పరిశీలించారు.గోవర్ధనగిరి నేషనల్ హైవే నుండి గోపాల స్వామి తండాకు సుమారు మూడు కిలోమీటర్ల పొడవునా కంకర పరచి అసంపూర్తిగా నిలిపివేశారు.సంవత్సరం క్రితము మొదలుపెట్టిన బీటీ రోడ్డు పనులు కంకర పరచి మధ్యలో వదిలేయడం తో ప్రజలు రాకపోక లకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు అనేకసార్లు ఎదురవుతున్న సమస్యల గురించి గిరిజన శాఖ సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటికే వరకు పనులు ప్రారంభించలేదు రోడ్డు పనులు మధ్యలో వదిలేసి ప్రజలతో వాహనదారులతో చెలగాటమాడుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు స్పందించే రోడ్డు పనులు పూర్తి చేసే అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు.రహదారి పనుల చేయడం కోసం సంబంధిత అధికారులను నిర్లక్ష్యం చేయకుండా స్థానిక ప్రజా ప్రతినిధుల చొరవ తీసుకొని నిర్లక్ష్యంగా ఉండే అధికారులకు సూచనలు ఇచ్చి పనులు పూర్తి చేయించాలన్నారు గిరిజన తండాలో కనెక్టివిటీ రోడ్డు మెరుగుపడితే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు బానోత్ రూప్ సింగ్ , బుక్య బిక్షపతి, ధరావత్ పాండ్యా ,జయరాం గుగులోత్ అమృ, వాగీయ, పాప్ సింగ్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్**

**చెన్నారావుపేట జులై 1(ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరుగుతుందని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల



మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని లబ్దిదారుల ఇండ్లకు వెళ్లి పరిశీలించారు తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా పేదప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇంటి కలను నిజం చేస్తూ 5 లక్షల రూపాయలతో అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూందని త్వరగా నిర్మాణం పూర్తి చేసిన వారికీ ప్రభుత్వం దశల వారీగా బిల్లులు విడుదల చేస్తుందనీ లబ్దిదారులు అధికారులు సూచించిన విదంగా నాణ్యమైన ఇంటిని నిర్మిచుకోవాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా పేదల పక్షపాతి అని పేదల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని రాబోవు రోజుల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,మాజీ ఉప సర్పంచ్ తప్పేట స్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరయ్య,కమలాకర్,సాంబయ్య,బాషా,సతీష్,లింగమూర్తి, లక్ష్మణ్,రాజు,నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టండి

- నగర మేయర్ గుండు సుధారాణి

- కమిషనర్ తో కలిసి పోతన జంక్షన్ బీట్ బజార్ ప్రాంతంలో పరిశీలన





**వరంగల్ సిటీ, జూలై01(ప్రజాజ్యోతి):**
డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి నగరంలోని పోతన జంక్షన్, బీట్ బజార్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పోతన జంక్షన్ ప్రాంతంలో గల 12 మోర్ల జంక్షన్ ను విస్తరించాలని, బీట్ బజార్ లో కల్వర్టు నిర్మించాలని 12 మోరీల వరకు డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. నవీన్ థియేటర్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు పనులను మేయర్, కమిషనర్ లు పరిశీలించారు. ఇదే ప్రాంతంలో చేతి పంపు పనిచేయడం లేదని స్థానికుల ఫిర్యాదు మేరకు మరమత్తులు చేయించాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డ్రైన్ ల ఔట్ ఫ్లో బయటకు వెళ్ళేలా చూడాలని, వర్షాకాలం నేపథ్యంలో డ్రైన్ ను ఎప్పటికపుడు క్లీన్ గా ఉంచుతూ వర్షం నీరు సులువుగా వెళ్లిపోయేలా ఉండాలన్నారు. వర్షపు నీరు నిలువ ఉండకుండా లెవెల్స్ సరిచూడాలని బీట్ బజార్ ప్రాంతంలో డ్రైన్ సమస్యను పరిష్కరించాలని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ లు శ్రీనివాస్, రవి కుమార్, ఏసిపి శ్రీనివాస్ రెడ్డి, టిపిఎస్ లు యెర్షాద్, అనిల్, డిఈ రాజ్ కుమార్, ఏఈ లు రాగి శ్రీకాంత్, హబీబ్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు





**హన్మకొండ జిల్లా ప్రతినిధి:జూలై 01, (ప్రజా జ్యోతి):**
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్‌లో వైద్యులను సన్మానించే కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య హాజరయ్యారు. ముందుగా భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డా. అప్పయ్య మాట్లాడుతూ "విధి నిర్వహణలో డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి వైద్యుడు జాతి నిర్మాణంలో తమ వంతు పాత్రను నిర్వర్తించాలని, ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని" సూచించారు. చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ "డా. బిధాన్ చంద్ర రాయ్ చేసిన సేవలకు గుర్తింపుగా, ప్రతి సంవత్సరం జులై 1వ తేదీని 'జాతీయ వైద్యుల దినోత్సవం'గా జరుపుకుంటున్నాం. 1961లో భారత ప్రభుత్వం ఆయనకు 'భారతరత్న' పురస్కారం ప్రదానం చేసింది" అని తెలిపారు. పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ "అమ్మ మనకు జన్మనిస్తే, వైద్యులు అనారోగ్య సమయంలో పునర్జన్మను ప్రసాదిస్తారు. నిస్వార్థ సేవకు మారుపేరు వైద్యులు. ప్రతి డాక్టర్ రోజుకు రెండు గంటలు ఉచితంగా వైద్యం అందించాలని కోరుతున్నాం" అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎ. అప్పయ్య, డా. పి. విజయచందర్ రెడ్డి, డా. కె. సుధాకర్ రెడ్డి, డా. ఎం. శేషుమాదవ్, డా. టి. మదన్ మోహన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్, డా. భరద్వాజ్ (లయన్స్ క్లబ్ కంటి దవాఖాన), డా. కంటెం లక్ష్మీనారాయణలను శాలువా, పుష్పగుచ్ఛం, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు, చెన్నమనేని జయశ్రీ రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలలో పర్యావరణాన్ని పరిరక్షించాలి : ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు



**పరకాల, జూలై 01, (ప్రజా జ్యోతి):**
ప్రస్తుతం వర్షాలు పడి మొక్కలు నాటడానికి అనువైన సమయం కాబట్టి పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని నర్సరీలలో పెంచిన మొక్కలు ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి ప్రతి మొక్క ఏనుకునేలా చూడాలని యంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. లక్ష్మీపూర్ గ్రామం అంగన్వాడీ సెంటర్లో నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమం లో బాగంగా చిన్నారి చే మొక్క నాటించి పర్యావరణ పరిరక్షణ చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం ప్రారంభించి రెండు రోజుల లో మొక్కల పంపిణీ చేసి వెబ్ సైట్ లో నమోదు చేయాలని అలాగే మిగతా ప్లాంటేషన్ కూడా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రిజ్వానా అంగన్వాడీ టీచర్ స్రవంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారంగపాణి, ఉపాధ్యాయులు బాసాని లత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రామ లింగేశ్వర స్వామి ఆలయంలో 4వా వార్షికోత్సవ వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి జులై 01:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా:గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి లోని శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి ఆలయంలో 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలోని దేవతా మూర్తులకు పంచామృత అభిషేకం,అర్చనాది వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వర్షాలు సమృద్ధిగా పడి అందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ స్వామివారిని వేడుకున్నారు.

## శ్రీ నిధి లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందించిన శ్రీనిధి బాధితులు.**

**రాయపర్తి జులై 1 ప్రజా జ్యోతి:**
రాయపర్తి మండలం లో సోమవారం జరిగిన అభివృద్ధి కార్యక్రమాల బహిరంగ సభలో స్త్రీ నిధి బాధిత ఉద్యోగులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతీ పత్రం ఇవ్వడం జరిగింది. 2019 నుండి 2023 వరకు తెలంగాణ స్త్రీ నిధి సమాఖ్య/ మహిళా సంఘాలకు సంబంధించిన నిధులను సహకార చట్టం-1964 నిబంధనలకు విరుద్ధంగా గత గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ట్రస్టు పేరు మీద బోగస్ శిక్షణలు/సమావేశాల కొరకు మరియు స్త్రీ నిధి మేనేజింగ్ డైరెక్టర్ తన రెన్యువల్ కొరకు "క్విడ్ ప్రోకో" విధానంలో అక్రమంగా కేవలం పాలకుర్తి నియోజకవర్గానికి మళ్ళించిన విషయాన్ని ప్రశ్నించినందుకు స్త్రీ నిధి ఉద్యోగులను టార్గెట్ చేస్తూ ఉద్యోగాల నుండి తొలగించారని మరియు ఉద్యోగులు వారి యొక్క కుటుంబ సభ్యుల యొక్క ఫోన్ ట్యాపింగ్/వాట్సాప్ హ్యాకింగ్ చేసి వ్యక్తిగత స్వేచ్ఛ లేకుండా భార్య భర్తల సంభాషణలు కూడా విన్నారని ఈ ట్యాపింగ్ చేసిన వారికి బహుమతిగా అర్హత లేకున్న నిబంధనలకు విరుద్ధంగా అందలం ఎక్కించి ఉన్నత స్థాయి పదవులలో నియమించారని వీటన్నిటి పై షిట్ విచారణ మరియు సహకార చట్టం 1964 సెక్షన్ 51 ఎంక్వైరీ చేయించాలని యం.అరుణ్ సింగ్,నాగపూర్ రాము, బి.క్రాంతి కుమార్, ఏ.శంకర్ తదితరులు ఫిర్యాదు చేశారు.

# ఏడిఏ పదవి విరమణ..

**శుభాకాంక్షలు తెలిపిన వ్యాపారస్తులు.**



**పరకాల, జూలై 01, (ప్రజా జ్యోతి):**
పరకాల ఏడిఏ పరిధి ఎరువులు పురుగు మందులు, విత్తనాలు డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో పరకాల ఏ డి ఏ పదవి విరమణ కార్యక్రమం గందె వెంకటేశ్వర్లు అధ్యక్షతన పరకాల స్వర్ణ గార్డెన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ జిల్లా ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు, వరంగల్ జెడిఏ అనురాధ ఏడిఏ రవీందర్ ను పూలమాలలతో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 33 సంవత్సరాలుగా వ్యవసాయ అధికారిగా రైతులకు సేవలందించి పరకాల ఏడిఏ గా పదవి విరమణ పొందినారు. వీరి సేవలు మరువలేనివని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యవసాయ అధికారులు పరకాల మండల పరిధిలోని పరకాల,ఆత్మకూరు, నడికూడ, దామెర, శాయంపేట మండలాల వ్యాపారస్తులు ఏడిఏ ని పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.

# వైద్యులు అంకితబావంతో సేవలు చేయాలి

## వైద్యులను సన్మానించిన కలెక్టర్ స్నేహ శబరిష్







**హన్మకొండ జిల్లా ప్రతినిధి:జూలై 01, (ప్రజా జ్యోతి):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా వైద్యవృత్తికి న్యాయం చేకూర్చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్ అన్నారు. బి ఎస్ రాయ్ వైద్యరంగంలో చేసిన సేవలు గుర్తుగా జుల్కె 1న భారతదేశంలో డాక్టర్స్ డే నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డాక్టర్స్ డే పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజలను చేసి కలెక్టర్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్య అధికారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు.

ప్రతి పేదవాడికి వైద్యం అందాలని మరియు ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తాను కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యానని ,ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయ్యేవిధంగా ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీని ప్రోత్సహించాలని కోరినారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు వినియోగించుకోవాలని, ప్రతి వైద్యుడు అంకితభావంతో ప్రజలకు మెరుగు మెరుగైన సేవలు అందించాలన్నారు. అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్ల యొక్క సేవలు మరువలేనివని అందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసినారు. కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కె. రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.సి రాయ్ సేవలు మర్చిపో లేవని, ప్రతి పేదవానికి వైద్య సేవలు అందాలని, ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో ఎన్నో మార్పులు తీసుకొస్తునది తెలియజేశారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అక్కయ్య మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా సమన్వయం తో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిద్దామని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించే లా, నమ్మకం కలిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కె రామ్కుమార్ రెడ్డి, అడిషనల్ వైద్య అధికారిడాక్టర్ టి.మద మోహన్ రావు, జిల్లా ఇమ్యూనిజషన్ అధికారి డాక్టర్ మహేందర్ , జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ హిమబిందు, ప్రోగ్రామ్ అధికారి ఎం సి హెచ్ డాక్టర్ మంజుల, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇన్ సిడి డాక్టర్ అహ్మద్, జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, బస్తీ, పల్లె దవాఖాన వైద్యాధికారులు, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీ కోలా రాజేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు ఎవరెస్ట్, నేడు ఉరి కొయ్యలను ఎక్కుతున్న విద్యార్థులు

## ఆవేదన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సనత్



**పరకాల, జూలై 01, (ప్రజా జ్యోతి):** పరకాల మండలంలోని మలక్కపేట గురుకుల పాఠశాలలో ఒక దళిత విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం బాధ కలిగించే విషయమని బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణలో ప్రతి ఒక్కరు విద్యను నేర్చుకునేందుకు గురుకులాలను అభివృద్ధిపరిచి విద్యార్థి కష్టసుఖాలను పాలుపంచుకున్న కేసీఆర్ నేడు రాష్ట్రంలో అధికారంలో లేకపోవడంతో విద్యార్థుల జీవితం అగమ్య గోచరంగా ఏర్పడిందని పేర్కొన్నారు. నాడు ప్రతి విద్యార్థి ఎవరెస్ట్ శిఖరాలను అధిరోహించిన ఘనత ఉంటే నేడు ఉరి కొయ్యలు ఎక్కుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంలో కనపడుతుందని అన్నారు. గురుకులంలో విద్యార్థులను ఉపాధ్యాయులు పట్టించుకోకపోవడంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని దానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయురాలు బాధ్యత వహిస్తూ ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యావ్యవస్థలో కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా ప్రణాళికలు అమలుపరిచి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని తల్లిదండ్రులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల పక్షన నిలబడి న్యాయం జరిగే వరకూ ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు.

# గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

## -జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి



**బయ్యారం,,జులై 1. ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మండల యూత్ నాయకులు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే ఇచ్చిన హామీలలో భాగంగా ఇప్పటికే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగుల కల్పన నిరుద్యోగులకు రాజీవ యువ కిరణాలు, సబ్సిడీపై గ్యాస్ 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు భరోసా రైతులు పండించిన సన్న రకానికి బోనస్,అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఈ విధంగా ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో హామీలు అమలు పరిచి ప్రజల మన్నన పొందడం జరిగిందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సోద



**పరకాల, జూలై 01, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణానికి చెందిన ఏకు.ఈశ్వర్ కూతురు సోమవారం మల్లక్కపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న శ్రీవాణి ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబ సభ్యులను, సీనియర్ కారు డ్రైవర్ ఎండి రషీద్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ. వారితోపాటు సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

## - వ్యవసాయ అధికారి రాంజీ



**బయ్యారం,,జులై 1. ప్రజాజ్యోతి** నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేందుకు బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ మండలంలోనీ గంధంపల్లి-కొత్తపేట పంచాయతీలో సాయిబాబా ట్రేడర్స్ వద్ద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.నానో యూరియా అనేది నానో టెక్నాలజీ ఉపయోగించి తయారు చేసిన ద్రవరూప ఎరువు.ఇది సంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందనీ నానో యూరియాలో నత్రజని కణాలు చాలా చిన్న పరిమాణంలో ఉంటాయి.దీనివల్ల మొక్కల పెరుగుదల మెరుగ్గా ఉంటుంది.నానో యూరియా వాడకం వల్ల భూమికి హాని తక్కువ,నీటి వినియోగం తగ్గుతుందనీ పంట దిగుబడి కూడా పెరుగుతుందని వారు అన్నారు. నానో యూరియా వినియోగంపై మండలంలో రైతులకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.దనానో యూరియా వాడే ముందు,దాని వినియోగంపై పూర్తి అవగాహన పొందడం చాలా ముఖ్యం.అవసరమైతే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఏఓ రాంజీ రైతులను కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు గొప్ప వరం

## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దినేని వెంకటేశ్వరావు



**బయ్యారం,జులై 1. ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇండ్లు లేని నిరు పేదలకు ఒక గొప్ప వరం అని బయ్యారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దినేని వెంకటేశ్వరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చెయ్యడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక చొరవ తీసుకొని నిరుపేదల పట్ల నియోజకవర్గం నుండి మారుమూల గ్రామాల వరకు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకువెళ్లిన మరుక్షణమే సమస్యలకు స్పందించి సమస్యలను తీరుస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారని ఆయన అన్నారు.ప్రత్యేక చొరవ చూపుతున్నా ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.